TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 135 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.09.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## లక్ష్యం కష్టమైనా.. అసాధ్యం కాదు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'రాష్ట్ర ప్రభుత్వం సాధించాలనుకుంటున్న విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కష్టమే కావచ్చు కానీ అసాధ్యమేం కాదు' అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేండ్లు పూర్తవుతుందనీ, ఆ క్రమంలో తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అందుకోసం తమ ప్రయాణంలో భాగస్వాములు కావాలని జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో సమున్నత అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దానికోసం చైనాలోని అన్ని ప్రావిన్స్‌లలో అత్యధికంగా పెట్టుబడుల ను ఆకర్షించి, వృద్ధిరేటును సాధించిన గ్యాంగ్‌డాంగ్ ప్రావిన్స్ నమూనాను అనుసరిస్తామని స్పష్టం చేశారు. కేవలం 20 ఏండ్లలోనే గ్యాంగ్‌డాంగ్ ప్రావిన్స్ ప్రపంచం లోనే అత్యధిక పెట్టుబడులు, వృద్ధి రేటును సాధించిందని గుర్తుచేశారు. ఆర్థికాభివృద్ధిలో చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందామని తెలిపారు. ఇప్పుడు ఆ దేశాలతోనే తాము పోటీపడబోతున్నామని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్‌లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025ను సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డీప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.రామకృష్ణారావు స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌ల నుంచి తాము స్ఫూర్తి పొందామన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఆనాటి నాయకులు భారత రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్‌మ్యాప్ వేశారని తెలిపారు. రాజ్యాంగంలో సార్వభౌమత్వం, సెక్యులరిజం పదాలు చేర్చి, భారత్‌ను రిపబ్లిక్ దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించారని వివరించారు. తాము కూడా అదేబాటలో రోడ్‌మ్యాప్ రూపొందించుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలపాటు ఉద్యమం సాగిందనీ, సోనియాగాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు. పదేండ్ల తర్వాత తాము తెలంగాణను దేశంలోనే ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. 2047 నాటికి ఏం సాధించాలనే దానికి తగిన సలహాలు ఇవ్వాలని ఆయన నిపుణులను కోరారు. ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చేసే ప్రయత్నంలో "తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ -2047"కు బీజం పడిందని తెలిపారు. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించడంలో సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాల ప్రతినిధులు రావడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మిట్‌లో అందరి సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంచి సానుకూల వాతావరణం ఉందని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పంగా పెట్టుకున్నట్టు చెప్పారు. దేశంలో తెలంగాణ జనాభా దాదాపు 2.9 శాతం ఉండగా, దేశ జీడీపీలో రాష్ట్రం నుంచి దాదాపు 5 శాతం వాటాను అందిస్తున్నామన్నారు. ఆ జీడీపీలో 2047 నాటికి 10 శాతం వాటాను సాధించే లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం కోసం మూడు భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్) అనే మోడళ్లను నిర్దేశించుకున్నామన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. మునపటి కంటే ప్రస్తుతం తానెంతో విశ్వాసంతో ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. నిన్నటి కల, నేడు ప్రణాళికగా మారిందనీ, దానిలో అందరూ భాగస్వాములుగా చేరారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు.

## చైనాలోని గ్యాంగ్‌డాంగ్ నమూనానే ఆదర్శం



దూరదృష్టితోనే అభివృద్ధి సాధ్యం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో ముందుకెళ్తున్నదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. సోమవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మట్లాడారు. వికసిత్ భారత్ -2047లో తెలంగాణ రైజింగ్ కూడా ఒక భాగమని తెలిపారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ అడుగులు వేస్తున్నదని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుందని చెప్పారు. మహిళల సాధికారత దిశగా బస్సుల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారని తెలిపారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శక ప్రభుత్వం ఆవిష్కరణలతో అన్ని రాష్ట్రాలకంటే ముందున్నదని తెలిపారు. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు తీసుకుంటున్నదని కితాబిచ్చారు.. అన్ని రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత అభివృద్ధి దిశగా వెళుతుందని తెలిపారు. మహిళా సంఘాలకు సోలార్ ప్రాజెక్టులను అప్పగించారని గుర్తుచేశారు. విద్యరంగాన్ని బలోపేతం చేసే క్రమంలో సమాజాన్ని భాగస్వాములను చేశారనీ, పారదర్శకత, జవాబుదారీతనం, వ్యూహాత్మక ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పర్యావరణాన్ని, చెరువులను కాపాడుతూ మహిళా సంఘాల జీవనోపాధికి ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నేడు మనం చేసే పనిపై ఆధారపడి ఉంటుందనీ, ఆ దిశగా మౌలిక సదుపాయాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిందని గవర్నర్ వివరించారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని తెచ్చిందని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, మానవ వనరుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రధాని వికసిత్ భారత్ -2047 కోసం గట్టి దార్శనికత, లక్ష్యాలను నిర్దేశించుకుని, స్పష్టమైన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకెళుదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముందుకెళ్తోందని చెప్పారు. భవిష్యత్ నిర్మాణం కోసం, గతం నుంచి పాఠాలు నేర్చుకోవాలని గవర్నర్ సూచించారు.

## గ్లోబల్ సమ్మిట్ కాదు - గోబెల్స్ సమ్మిట్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ పేరుతో నిర్వహిస్తున్నది గ్లోబల్ సమ్మిట్ కాదనీ, గోబెల్స్ సమ్మిట్ అని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఈ రెండేండ్లలో అన్ని వర్గాల ప్రజలకూ మొండిచేయి చూపించిందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండేండ్లలో అంతా అయోమయం, గందరగోళం, ఆగమాగం అని అన్నారు. హామీలు అమలు చేయలేదనీ, అభివృద్ధి, సంక్షేమంలో అడుగు ముందుకు పడలేదని చెప్పారు. ఈ రెండేండ్లలో నిస్సారం, నిష్ఫలం, నిరర్థకమని ఎద్దేవా చేశారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన మొదటి రెండేండ్లలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి ఒక్క రోజే ప్రజలను కలిశారని అన్నారు. ఆయనో బిల్డప్ బాబాయిలా మారాడని చెప్పారు. కరీంనగర్ నుంచి గొడుగు నాగరాజు సమస్యతో ప్రజావాణికి పరిష్కారమైందంటూ సమాచారం వచ్చిందన్నారు. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదన్నారు. విందులు, వినోదాలు, జల్సాలకు ప్రజాభవన్ వేదికగా మారిందని చెప్పారు. సీఎల్పీ సమావేశాలు జరుగుతున్నాయని వివరించారు. అభివృద్ధి ఏం లేదనీ, పారదర్శకత కాకుండా దోపిడీ చేస్తున్నారనీ, గ్యారంటీలు గారడీగా మారాయని అన్నారు. ఇది ప్రజా పాలన కాదనీ, నయవంచక పాలన అని విమర్శించారు. అంతా ఆత్మస్తుతి పరనింద అని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి విజన్ లేదు, విధానం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గిందని చెప్పారు. ప్రభుత్వ ఆదాయం ఎందుకు తగ్గిందో సమాధానం చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. వ్యవస్థీకృత అవినీతి జరుగుతున్నదని ఆరోపించారు. ఆర్‌ఆర్ పన్ను, భట్టి, పొంగులేటి, ఉత్తమ్ పేరుతో పన్నులను వసూలు చేస్తున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా భాగముందన్నారు. కాదేదీ కవితకు అనర్హం అన్నట్టు కాంగ్రెస్ పాలనలో కాదేదీ స్కాంకు అనర్హం అన్నట్టుగా మారిందని చెప్పారు. కాంగ్రెస్‌ది అభయహస్తం కాదనీ, భస్మాసుర హస్తమని విమర్శించారు. నెలకు రూ.2,500 ఇవ్వకుండా మహిళలను మోసం చేశారని అన్నారు. హత్యలు, లైంగిక దాడులు, ఆత్మహత్యల్లో తెలంగాణ రైజింగ్‌గా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల ఓ బీసీ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డారని గుర్తు చేశారు. ప్రభుత్వం విజయోత్సవాలు కాకుండా అపజయోత్సవాలను నిర్వహించాలని కోరారు. అందర్నీ మోసం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ఊరిలో అయినా పూర్తిగా రుణమాఫీ అయ్యిందా?అని ప్రశ్నించారు. మధిర, ఖమ్మం, కొడంగల్ నియోజకవర్గాల్లో ఏ గ్రామానికైనా వెళ్దామని సవాల్ విసిరారు. అందరికీ రుణమాఫీ అయ్యిందంటే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. ఈ ప్రభుత్వం జాబ్‌లెస్ క్యాలెండర్‌ను ప్రకటించిందన్నారు. వివిధ




రాష్ట్రాల్లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసిందని చెప్పారు. ప్రతి బిల్లుకూ 20 శాతం, 30 శాతం కమీషన్ తీసుకుని ఢిల్లీకి మూటలు పంపిందన్నారు. ఈ రెండేండ్లలో రూ.18 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చిందని అన్నారు. దీనిపై బహిరంగచర్చకు సిద్ధమని ప్రకటించారు. కానీ ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వడానికి, ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించడానికి మాత్రం డబ్బుల్లేవంటూ ప్రభుత్వం అబద్ధాలను ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్ల బిల్లులు ఇప్పిస్తే అందుకే వాటా తీసుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి కొత్త స్కీం తెచ్చారని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ ఘటనలతో విద్యార్థులు చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన ఆహారం అందించలేని ఈ సీఎం అట్టర్‌ఫ్లాప్ అయ్యారని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు అందించలేదన్నారు. కళ్యాణలక్ష్మికి రూ.980 కోట్లు బకాయి ఉందని చెప్పారు. వృద్ధులకు రూ.నాలుగు వేల పెన్షన్ పెంపు ఏమైందని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.20 వేల కోట్లు దారిమళ్లాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టికి ఆ కుర్చీలో ఉండే అర్హత లేదన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని దుస్థితిలో ఉందని చెప్పారు. ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీతో ఈనెల 13న సీఎం రేవంత్‌రెడ్డి ఆట వల్ల ప్రజలకు ఏమైనా ఒరుగుతుందా?అని ప్రశ్నించారు. ఆరుగ్యారంటీలు, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రేవంత్‌రెడ్డిని ప్రజలే ఫుట్‌బాల్ ఆడతారని హెచ్చరించారు. ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు జి జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కెపి వివేకానంద, చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

## ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్: ఇండిగో ఎయిర్ లైన్స్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఇండిగో ఎయిర్ లైన్స్ ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది.

## గ్లోబల్‌లో కీరవాణి గానాబజానా


హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో దేశ, అంతర్జాతీయ అతిథులకోసం ప్రత్యేకంగా 'గాలా డిన్నర్' నిర్వహించారు. రకరకాల వంటకాలతో అతిథులకు కొసరి కొసరి వడ్డించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఎమ్ఎమ్ కీరవాణి బృందం పాటలతో మ్యూజికల్ నైట్ నిర్వహించారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రముఖ సినీ నటులు, డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ గాత్రంతో కాకతీయ సామ్రాజ్యం, రాణి రుద్రమదేవి వీరోచిత పాత్రతో ప్రదర్శించిన నృత్య రూపకం ఆకట్టుకుంది. తెలంగాణ వైభవం చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు ఆసక్తిగా



కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం కళాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.

## వాడీవేడీగా వందేమాతరంపై చర్చ.. బీజేపీకి కౌంటర్ ఇచ్చిన ప్రియాంకాగాంధీ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: పార్లమెంట్ వందేమాతరంపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య వాడీవేడీగా సాగుతోంది. కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా.. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ ప్రయోజనాల కంటే ఎన్నికలకే బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. సభలో పదే పదే అంతరాయాలు, గందరగోళాన్ని సృష్టిస్తూ పాలక పార్టీ ఎన్నికల హడావుడిగా ముందుకు సాగుతోందని.. కానీ, కాంగ్రెస్ జాతీయ విలువల కోసం పోరాడుతుందని ఆమె అన్నారు. దేశ ప్రయోజనాలపై పోరాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉ



ందన్నారు ప్రియాంక. మీరు ఎన్నికల కోసమే ఇక్కడ కూర్చొన్నారు. తాము దేశం కోసం ఉన్నామని, ఎన్నికల్లో పరాజయాలనేవి పార్లమెంటు()లో పార్టీ స్వరం వినిపించకుండా ఆపలేవు. తాము ఎన్నికల్లో ఓడిపోతూనే ఉన్నా.. ఇక్కడే కూర్చుని మీతో(బీజేపీ) పోరాడుతూనే ఉంటామని ప్రియాంక ధ్వజమెత్తారు. వందేమాతరాన్ని రాజకీయం చేయడం సమర్థనీయం కాదని, పశ్చిమ్ బెంగాల్లో రాబోయే ఎన్నికల సందర్భంగానే ఈ అంశాన్ని లేవనెత్తినట్టుందని మండిపడ్డారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.



: ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఎన్నికల అధికారులకు సూచనలు ఇస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రాలను, పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు ముందుగా ఉట్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను, ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాల వద్ద పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లోని సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాల వద్ద పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సిబ్బందిని నించుకోవాలని అన్నారు. భోజన వసతి, బ్యాలెట్ బాక్స్ ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంద్రవెల్లి ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను, ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులో పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ను ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ముందస్తు ఏర్పాట్లు పరిశీలించుకొని, సందేహాల నివృత్తి కోసం మాస్టర్ ట్రైనర్ ల సహాయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల ఎంపీడీవోలు రామ్ ప్రసాద్, జీవన్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్, ఏం.ప్రవీణ్, ఆర్ఓలు, అధికారులు, పోలింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన వీరాపూర్ సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం.





జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 08: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో వీరాపూర్ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి గౌడ్, ఉప సర్పంచ్ దుంపల నర్సిరెడ్డి ,వార్డ్ మెంబర్స్ లావణ్య, తొట్ల రెడ్డి, అంజన్న, నరేష్, మురళి, మమత, అమీర్ బి ,లను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,సన్మానించారు,జీవన్ రెడ్డి మాట్లాడుతూ వీరాపూర్ గ్రామానికి సంబంధించి దిండిగాల గంగు రామస్వామి వాస్తవంగా రామస్వామి గౌడ్ గతంలో సర్పంచిగా ఉన్నప్పుడే వీరాపూర్ గ్రామానికి సంబంధించి త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామానికి కావాల్సిన త్రాగునీటి సౌకర్యం కొరకు రాయికల్ రోడ్డుకు బాయి తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారు,ఆనాడు గ్రామంలో రైతాంగానికి సంబంధించి విద్యుత్ లో వోల్టేజ్ ఉత్పన్నం కాకుండా 33/ 11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది,ఒక విధంగా చెప్పాలి అంటే వీరాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం అయిన గతంలో రామస్వామి గౌడ్ సర్పంచ్ గా ఉన్న కాలంలో చేపట్టబడడం జరిగింది,మధ్యకాలంలో ఇతర ప్రతినిధులు వచ్చినప్పటికీ గ్రామంలో ఆశించినటువంటి ఏ విధమైన అభివృద్ధి చేపట్టబడలేకపోవడంతోని గ్రామస్తులు అందరూ కూడా మళ్లీ తిరిగి రామస్వామి గౌడ్ సర్పంచ్ అవుతూనే బాగుంటుంది అని గ్రామాన్ని ఐక్యంగా నిలబెడతారు గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతారని భావనతోని మహిళ రిజర్వేషన్ కావడంతోనే వారి సతీమణి గంగుని ఏకగ్రీవంగా ఎంపిక చేయబడే విధంగా వార్డు సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవంగా ఎంపిక కావడం ఉప సర్పంచ్ కుటుంబం నుంచి వచ్చినటువంటి నర్సారెడ్డిని ఏకగ్రీవంగా సభ్యులు అందరూ ఎంపిక చేసుకోవడం అందరిని అభినందిస్తున్నాను అన్నారు వీరాపూర్ గ్రామా అభివృద్ధికి మీతో పాటు నేను కూడా తోడ్పడతానని అన్నారు

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా




హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో రెండవ, మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్- 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో స్టేజి -2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండవ విడత లోని ఆదిలాబాద్ గ్రామీణం, మావల, బేలా, జైనథ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్, మూడవ విడత లోని బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల స్టేజ్%-%2 అధికారులు ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి చేసి ఫలితాలు %ం% -పోల్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. నిర్ణిత ప్రొఫార్మాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 14 వ తేదీన రెండవ విడత పోలింగ్, 17 న మూడవ విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను ఒక రోజు ముందే సందర్శించి విద్యుత్, మరుగుదొడ్డి, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడానికి 18 రకాల గుర్తింపు పత్రాలు ఉన్నాయని, వాటిని ఏదైన ఒక గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి అరట్టు ఉత్సవం.








అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 08: అయ్యప్ప ఆలయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరట్టు కార్యక్రమం పట్టణ చెన్నకేశవ స్వామి ఆలయం ముందరగల కోనేటిలో పంచామృతభిషేకాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం స్వామివారి చక్రస్థాన మహోత్సవం ఘనంగా జరిగింది. గూడెం గురుస్వామి చక్రవర్తులు పురుషోత్తం దివ్య వేదమంత్రాలతో అలాగే అయ్యప్ప ఆలయ శాశ్వత అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్. అయ్యప్ప స్వామి ఆలయం నుండి చేన్న కేశవ ఆలయం వద్ద వరకు స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు ఊరేగింపు కేరళ వాయిద్యాలతో ప్రత్యేక కళా కోలాట కళాబృందాలతో భక్తి పాటలతో భజనలతో భక్తులు అధిక సంఖ్య మహిళలు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకత్ భరత్, చేపూరి రాము, ఉజగిరి శ్రీనివాస్, శీలమంతుల శివ, టీఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్,సింగిల్ విండో చైర్మన్ కోమిరెడ్డి తిరుపతిరెడ్డి,బాసెట్టి హరీష్, జిందం శ్రీనివాస్, తోట ప్రసాద్, పలువురు స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి- గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించే అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. ఆన్లైన్ మాధ్యమం ద్వారా సమావేశంలో పాల్గొన్న తహసిల్దారులు, ఎంపీడీవోలకు మరొకసారి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపునకు సరిపడినన్ని వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉ పేంద్ర రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో ప్రశాంతత కోసం



వనపర్తి :అమృత్ తెలంగాణ: సర్పంచి ఎన్నికల్లో భాగంగా గ్రామాలన్నీ తిరుగుతూ బిజీగా ప్రచారం నిర్వహిస్తున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గట్టు కాడిపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని కాస్త ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకున్నారు. సోమవారం ఘనపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గట్టు కాడిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జ్యోతి రాములు కు మద్దతుగా ప్రచారం నిర్వహించి అనంతరం ఐదు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శక్తివంతమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, డాక్టర్ పగడాల శ్రీనివాసులు ఉన్నారు.

# గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరించుకుందాం



వనపర్తి అమృత్ తెలంగాణ: గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ సర్పంచ్ ఎన్నికల తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఖిల్లా ఘనపురం మండలం ఉప్పరిపల్లి, సురాయిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సోమవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఉప్పరి సర్పంచ్ అభ్యర్థి నరసింహ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నరసింహ గౌడ్ ను గెలిపించుకుంటే గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి ఒక్కటి గెలిచిన వెంటనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. సురాయిపల్లి గ్రామంలో ఏ సమస్య ఉన్నా సర్పంచ్ అభ్యర్థి ప్రియాంక గెలిచిన వెంటనే గ్రామంలో ఉండే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి అన్నారు. సూరాయిపల్లి గ్రామంలో గుడి, నీళ్లు, సీసీ రోడ్ల సమస్యలు ఏవి ఉన్నా సర్పంచిని గెలిపించిన వెంటనే తానే దగ్గరుండి చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ పగడాల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిత్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, టీపీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, జిల్లా ఆర్టిపి మెంబర్ జాంగిర్, మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ, ఎస్.కె షఫీ, అస్లాం, గణపురం మండల్ మాజీ ఎంపీపీ వెంకటయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకటయ్య, గణపురం మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఉప్పరపల్లి సురాయిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా..

## ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న ఇసుక దోపిడీ మాఫియా.

### మామూళ్ల మత్తులో మైనింగ్ రెవెన్యూ అధికారులు..... అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా......ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా అక్రమార్కులకు అండగా నిలుస్తారా......

నిర్మల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 ( అమృత్ తెలంగాణ): నిర్మల్ జిల్లా కౌట్ల(కె) నుండి వెళ్లే మార్గమధ్యలో ఉన్నశివారులోని స్వర్ణ వాగులో నుండి ఇసుక కు మండల రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక నిర్మల్ కు రవాణాచేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులుగా నిలువ చేసి ప్రజల ధనాన్ని దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఈ సందర్భంలో శ్రద్ధ చూపక పోవడం వలన జనాలు అదికారులపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు అక్రమ ఇసుక పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక అరికట్టేం దుకు మండల రెవెన్యూ అధికారులకు నియమ నిబంధనాలతో కూడిన పక్కాడ్బందీ ఆదేశాలు అందించిన అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై ఇలాంటి కేసులు చేయకుండా మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంవలనఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న సందర్భంలో సంబంధిత విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా.. ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న ఇసుక దోపిడీ మాఫియా.

**మామూళ్ల మత్తులో మైనింగ్ రెవెన్యూ అధికారులు**
**అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

నిర్మల్ ప్రతినిధి (సామాజిక తెలంగాణ): జాఫర్పూర్ వెళ్లే మార్గమధ్యలో ఉన్నశివారులోని స్వర్ణ వాగులో నుండి ఇసుక కు మండల రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక నిర్మల్ కు రవాణాచేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులుగా నిలువ చేసి ప్రజల ధనాన్ని దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు ఈ సందర్భంలో శ్రద్ధ చూపక పోవడం వలన జనాలు అదికారులపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు అక్రమ ఇసుక పై జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక అరికట్టేం దుకు మండల రెవెన్యూ అధికారులకు నియమ నిబంధనాలతో కూడిన పక్కాడ్బందీ ఆదేశాలు అందించిన అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై ఇలాంటి కేసులు చేయకుండా మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై నమోదు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంవలన ఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్న సందర్భంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు.

# అధికార పార్టీ బలపర్చిన వారిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుంది

## : సర్పంచ్ ఎన్నికల ప్రచారం బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



గుర్తులను చూపిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి




ప్రచారంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు మావల పంచాయితీ పరిధిలో ప్రచారం చేపట్టారు. అధికార పార్టీ బలపర్చిన మావల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ధర్మపురి చంద్రశేఖర్, 10 వ వార్డు మెంబర్ అభ్యర్థి కొత్తపల్లి అడేళ్లు, 8 వ వార్డు మెంబర్ అభ్యర్థి బిరుకూరి లస్మన్న, 7 వ వార్డు మెంబర్ అభ్యర్థి కళావతి గంగన్న, 9 వ వార్డు మెంబర్ అభ్యర్థి ఆరె గంగన్న లకు మద్దతుగా ప్రచారం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ వారివారి కేటాయించిన గుర్తులకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇటీవల రేవంత్ రెడ్డి పర్యటనతో జిల్లాకు వరాల జల్లు కురిపించారని గుర్తుచేశారు. 11 వ తేదీన జరిగే ఎన్నికల్లో వారికి ఘన విజయాన్ని అందించాలని అభ్యర్థించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....**

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# అనుకుంట లో అయ్యప్ప పల్లికి ఊరేగింపు



అయ్యప్ప పల్లకి ఊరేగింపు చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బెల్లూరి అయ్యప్ప టెంపుల్ అధ్యక్షుడు చందా గణేష్ తిప్పర్తి సత్యం నరేష్ గురుస్వామి అశోక్ రమణ శ్రీకాంత్ సాయి స్వాములు పాల్గొన్నారు విరికి పెద్ద గొల్ల శంకర్ యాదవ్ శాలువాతో సన్మానించారు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రత కోసం నిర్మల్ పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం

### డ్రగ్స్ దుష్పరిణామాలు – సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల చైతన్యం

### డ్రగ్స్ భవిష్యత్తు నాశనం చేస్తాయి – విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్ పరిధిలోని పీచర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు,జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది కలిసి ఏ.హెచ్.టి.యు (మానవ అక్రమ రవాణా యూనిట్ ) ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలు,షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ (వేధింపులు) నివారణ / పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరితో "డ్రగ్స్కు దూరంగా ఉండాలి, మత్తు పదార్థాలను ఎప్పటికీ వాడకూడదు" అనే ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల శారీరక–మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, లక్ష్మణ చందా ఎస్ఐ శ్రీనివాస్,షి టీమ్ ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పరీక్షలను వాయిదా వేయాలి



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: సర్పంచ్ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పరీక్షలు పెట్టారని వెంటనే ఈ పరీక్షలు వాయిదా వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 14న రెండో విడత పంచాయతీరాజ్ ఎన్నికలు ఉన్నాయని అదే రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో ఏపీపీ రాత పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల రోజే పరీక్షలు ఉన్నందున వేలాది మంది గ్రామీణ ప్రాంత న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పరీక్షలను ఆపేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రొసీడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతులు




సదాశివపేట : అమృత్ తెలంగాణ: సదాశివపేట మండల కేంద్రంలో ప్రొసీడింగ్ అధికారులకు నిర్వహించిన ఎన్నికల శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, స్థానిక సంస్థల ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి పూర్తి జాగ్రత్తతో, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, బ్యాలట్ బాక్స్ల నిర్వహణ, ఓటర్లకు సౌకర్యాలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై ఆమె వివరణాత్మకంగా సూచనలు అందించారు. చిన్నపాటి లోపాలు కూడా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రతి దశలో అప్రమత్తత అవసరమని ప్రావీణ్య అన్నారు. అధికారులు తమ పాత్రను సమయానుకూలంగా, నిపుణంగా నిర్వహించి ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని ఆమె సూచించారు. తర్వాత శిక్షణలో పాల్గొన్న అధికారులకు సంబంధిత పాఠ్యాంశాలపై మాస్టర్ ట్రైనర్లు వివరణలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, నోడల్ అధికారి రామాచారి, మాస్టర్ ట్రైనర్ డాక్టర్ తులసీరామ్ రాథోడ్, శ్రీకాంత్ జోషి, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలంలోని కట్టంగూరు, ఐటిపాముల,ఈదులూరు, బోల్లేపల్లి, చెరువుఅన్నారం, కురుమర్తి,మునుకుంట్ల తదితర గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా చూడాలని ఓటర్లను కోరారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కట్టంగూర్ ను ఆదర్శ గ్రామపంచాయతీ గా అన్ని సౌకర్యాలు ఉన్న మండల కేంద్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది చుక్కయ్య, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, సర్పంచ్ అభ్యర్థులు బుచ్చాల నాగమ్మ, పెద్ది యాదగిరి, అయితగోని విజయలక్ష్మి, బెజవాడ సైదులు, కుంభం అనిల్ రెడ్డి, ఎడ్ల పద్మ, మందడి సునీత, దార సత్తెమ్మ కత్తుల రేణుక గొల్లి




నరేష్, కొలిపాక సురేందర్, నాయకులు గద్దపాటి దానయ్య మాజీ పిఎస్పీఎస్ చైర్మన్ నూక సైదులు, మిట్టపల్లి శివశంకర్, బూరుగు శీను అయితే గొని నరసింహ, దోమల శ్రీశైలం, రెడ్డిపల్లి వీరాస్వామి, కొంపెల్లి యాదయ్య, నంద్యాల వెంకటరెడ్డి, ముత్యాల లింగయ్య ఉన్నారు.

# ఆశీర్వదించండి.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: రామాజీపేట గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆరె మధు గౌడ్ అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ గ్రామ నాయకులు కార్యకర్తలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు. ఆపదలో ఆదుకుంటూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ తోటే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందజేసింది అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంతంటి కల నెరవేరుతుందని, గ్రామాల్లో చెరువులు నిండడంతో రైతుల సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలతో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం,

అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బీర్ల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్ధులు, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామ్ చందర్, మాజీ ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్ రెడ్డి, మొగిలిపాక శంకర్, జాంగిర్, నరేష్, మల్లేష్, కొమురయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేత

భువనగిరి :అమృత్ తెలంగాణ: జాతీయ పర్యాటక అభివృద్ధి సంస్థ హైదరాబాద్, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆరుగురు శిక్షణ పొందగా వారికి యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగిరెడ్డి మాట్లాడుతూ.. వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఈవెంట్ మేనేజ్మెంట్ శిక్షణ ఇచ్చినట్లు, ఈ శిక్షణ పొందిన 6 సభ్యులకు బ్యాంకు / శ్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించడానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను కూడా ఈ బృందాలకు అప్పగించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా ప్రదానంగా క్యాటరింగ్ , మేనేజ్మెంట్, బ్యూటిషాన్ మరియు , సౌండ్ % డ% లైటింగ్ మేనేజ్మెంట్, డెకరేషన్, ఫోటోగ్రఫీ / వీడియోగ్రఫీ వంటి విభిన్న రంగాల్లో మహిళలు శిక్షణ పొంది తమ నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. ఏ రంగంలోనైనా ఏకాగ్రత, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే సమర్థత మహిళల్లో ప్రత్యేకత. అందువల్ల వారికి ప్రభుత్వం వివిధ పద్ధతుల్లో ప్రోత్సాహాలు అందిస్తూ బాసటగా నిలుస్తోంది. గ్రామీణా పేదరిక నిర్ముల సంస్థ , ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ బాసటగా నిలుస్తోంది.మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందమే కాకుండా ఉపాధి, వ్యాపార రంగాలలో పురుషులతో పాటు దీటుగా రానిస్తునారు.

ఈవెంట్ మేనేజ్మెంట్ వంటి సృజనాత్మకత, ప్రణాళికా నైపుణ్యం అవసరమయ్యే రంగంలో అడుగుపెట్టడం ప్రత్యేకంగా అభినందనీయమైన విషయం. ఇందిరా మహిళా శక్తి కింద యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఆరుగురు సభ్యులు నవంబర్ 27 నుండి డిసెంబర్ 1 వరకు హైదరాబాదులోని – నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం



– హాస్పిటాలిటీ లో ఈవెంట్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు, యూనిట్‌గా ప్రాజెక్టుల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి సిద్ధమవుతున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తూ మరిన్ని మహిళా సంఘాలకు శిక్షణలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. శిక్షణ పొందిన 6 గురు సభ్యలకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే జంగా రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ లో శిక్షణ పొందిన 6 గురు మహిళకు పేదరిక నిర్మూలన సంస్థ / జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా వారి కార్యక్రమాల పెట్టుబడికి అవసరమైన రుణాలను బ్యాంకు ద్వారా ఇప్పించి వారికి కావాల్సిన సహాయ సహకారాలను అందించి మహిళా సాదికరికకు తోడ్పడులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కృషి చేస్తామన్నారు.

# అధికార పార్టీకి ఓటేయ్యండి.. అభివృద్ధికి బాటలు వేయండి

యాదగిరిగుట్ట అమృత్ తెలంగాణ: మాసాయిపేట గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కళ్లెం జహంగీర్ విజయ గౌడ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయండి అని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోనీ వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ గ్రామ నాయకులు కార్యకర్తలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో గ్రామానికి అత్యధిక నిధులు సమకూర్చుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరిందని, పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్దం కాని సందిగ్దంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!

నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో




సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహి టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

# చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.




# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టదరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com